వరంగల్ సభకు మేమంతా సిద్ధం

- ప్రమాణం చేసిన ముక్రా(కే) గ్రామస్తులు

ప్రమాణం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు

ఇచ్చోడ, ఏప్రిల్ 25 : తెలంగాణ గుండె ధైర్యం కేసీఆర్ సార్ అని, బీఆర్ఎస్ రజతోత్సవ ఓరుగల్లు బహిరంగ సభకు మేమంతా సిద్ధం అంటూ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే) గ్రామస్తులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు కేసీఆర్ సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, కేసీఆర్ పాలనో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయన్నారు. రైతులను రైతుబంధుతో ఆదుకున్నారన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేరుస్తలేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసి, మళ్లీ కేసీఆర్ సారును ముఖ్యమంత్రి చేసుకుంటామని కేసీఆర్ సార్ చిత్రపటం వద్ద ప్రమాణం చేశారు. మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ఎదులాపురం, ఏప్రిల్ 25 : దోమల వల్ల వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్వో రాథోడ్ నరేందర్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్లోని డీఎంహెచ్వో కార్యాలయంలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మలేరియాకు కారణమయ్యే దోమలు, వాటి నివారణ అంశాలను తెలియజేశారు. అనంతరం కిటక జనిత వ్యాధుల నివారణ, అవగాహన కల్పించేలా ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం

ఎదులాపురం, ఏప్రిల్ 25 : న్యాయవాదులు, న్యాయమూర్తుల పరస్పర సహకారంతో బాధితులకు సత్వర న్యాయం అందుతుందని ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి అన్నారు. ఇటీవల ఫ్యామిలీ కోర్టుకు లక్ష్మి కుమారి, ఎస్సీ, ఎస్టీ కోర్టుకు కుమార్ వివేక్, సీనియర్ సివిల్ జడ్జిగా రాజ్యలక్ష్మి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం న్యాయవాదులు వారిని జడ్జిలకు పరిచయమయ్యారు. న్యాయవాదులు, న్యాయమూర్తుల సహకారంతోనే కేసులు త్వరగా పరిష్కరించవచ్చని, దీంతో బాధితులకు కూడా సత్వర న్యాయం అందుతుందని ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి అన్నారు. న్యాయవాదులు డీఎస్పీ వర్మ, చందుసింగ్, అఖిలేశ్, దయాకర్, సుధీర్, కలీం, నారాయణ, ముజహీద్ పాల్గొన్నారు.

26న శారీరక పరీక్ష

బోథ్, ఏప్రిల్ 25: ఆదిలాబాద్ జిల్లా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో హమాలీల లైసెన్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి కమిటీ, సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శారీరక పరీక్ష నిర్వహించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

సాయిచైతన్యకు ఘనస్వాగతం

ఉట్నూర్, ఏప్రిల్ 25: సివిల్స్లో 68వ ర్యాంక్ సాధించిన గిరిజన బిడ్డ సాయిచైతన్యకు ఏజెన్సీ ప్రజలు శుక్రవారం రాత్రి ఘనస్వాగతం ఫలికారు. ఉట్నూర్లోని అంబేద్కర్ చౌక్ నుంచి వివేకానంద చౌక్, జగ్జీవన్రావు చౌక్ మీదుగా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బంజారా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 25: దీర్ఘకాలికంగా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయ, పెన్షనర్లు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీలో ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ప్రభాకర్, ఎంసీ లింగన్న, పీజీ రెడ్డి ఉన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుడికి ఆర్థిక సాయం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 25 : నిర్మల్లోని భాగ్యనగర్ కాలనీలో నివాసముంటున్న శ్యామ్ కొన్ని నెలలుగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన కుటుంబ సభ్యులను, స్నేహితులను గుర్తించలేకపోతున్నాడు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దిన ఆయన ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్, వాసవి వరల్డ్ కరస్పాండెంట్ జగదీశ్వర్ రూ.10 వేలు ఆర్థికసాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అవసరమైతే ఆయన వైద్య ఖర్చులకు గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ భరిస్తామని మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడ క్రాంతి కుమార్, రాంచందర్ ఉన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

దిలావర్పూర్, ఏప్రిల్ 25: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని నిర్మల్ గ్రామీణ సీఐ కృష్ణ అన్నారు. గుండంపల్లిలో శుక్రవారం గంజాయి విక్రయిస్తున్నారనే సమచారంతో ఎస్ఐ సంజీవ్ ఆధ్వర్యంలో అన్ని కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర దుకాణాలు తనిఖీ చేశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా గంజాయి, కోకెన్, ఇతర మత్తు పదార్థాలు విక్రయించినట్లు తెలిస్తే 100కు సమచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

దండుగా సభకు కదలి రావాలి

- బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు విలాస్ గాదేవార్



భైంసా: పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు విలాస్ గాదేవార్

భైంసా, ఏప్రిల్ 25 : హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన నిర్వహించే రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు దండు కట్టి కదలిరావాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ నాయకుడు విలాస్ గాదేవార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసాలోని తన కార్యాలయంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రావాలంటే కేసీఆర్ రావాలని ప్రజలంతా కోరకుంటున్నారని గుర్తు చేశారు. భైంసా మండలం, పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

భారీగా ప్రజలను సమీకరించాలి

భైంసా, ఏప్రిల్ 25 : ఈ నెల 27వ తేదీన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా జన సమీకరణ చేపట్టి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసాలో కుభీర్ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభను విజయవంతం చేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానంలో స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు, పదేళ్ల కేసీఆర్ పరిపాలనలో ఎన్నో అభి వృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, రమేశ్, దేవీదాస్, దశరథ్, మోహినుద్దీన్ పాల్గొన్నారు.

భైంసా : మాట్లాడుతున్న బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్

పహల్గాం ఘటనపై నిరసనలు, ర్యాలీలు

నిర్మల్ అర్బన్: నిరసన తెలుపుతున్న మైనార్టీ నాయకులు

భైంసా, ఏప్రిల్ 25 : జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ శంకర్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా భైంసాలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం విధులు బహిష్కరించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, న్యాయవాదులు సంతోష్, సాయి నాథ్, రవిపాండే, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 25: ఖానాపూర్లోని స్వర్ణకారులు నిరసన ర్యాలీ తీశారు. పట్టణంలోని తమ దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి ఎన్టీఆర్ చౌరస్తా నుంచి తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కాడర్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, అజయ్, జగన్, గంగనర్సయ్య, భీమేశ్, చందు, శ్రీనివాస్, వెంకటాద్రి పాల్గొన్నారు.

నిర్మల్అర్బన్, ఏప్రిల్ 25 : ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ అన్నారు. జమ్మూకశ్మీర్లో పహల్గాంలో పర్యాటకులపై కాల్పులు, ఉగ్రదాడిని నిరసిస్తూ నిర్మల్లోని గుల్జార్ మసీద్లో మైనార్టీలు నల్లబ్యాడ్జీలు ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ బషీర్ అలీ, అబ్దుల్ వహీద్, రషీ అహ్మద్ ఖురేషీ, జుబేర్ ఖాన్ పాల్గొన్నారు.

ఎదులాపురం: కలెక్టర్చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ఎదులాపురం, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కోర్టు నుంచి జాతీయ జెండాలను చేత పట్టుకొని భారత్ మాతకి జై ఉంటూ నినాదాలతో కలెక్టర్ చౌక్కు చేరుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్, న్యాయవాదులు డీఎస్పీ వర్మ. చందుసింగ్, అఖిలేశ్, దయాకర్, సుధీర్, కలీం, నారాయణ, ముజాహీద్ పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 25 : నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

బోథ్, ఏప్రిల్ 25: బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. విధులు బహిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో కోవొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు అసుర హన్మాండ్లు యాదవ్, రాష్ట్ర నాయకుడు నారాయణ యాదవ్, జిల్లా యాదవ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగ ఆశన్న యాదవ్, ప్రపుల్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, నరిగే ఆశన్న యాదవ్, కృష్ణ మీనాన్ యాదవ్, సురేశ్ యాదవ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్, ఏప్రిల్ 25: ఉట్నూర్లో ముస్లింలు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, నాయకులు, యువకులు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

భైంసా, ఏప్రిల్, 25 : భైంసాలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మృతులకు సంతాపంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు విలాస్ గాదేవార్, పడకంటి రమాదేవి, లోలం శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్, నాయకులు వాసే, పోశెట్టి, రాజేశ్, అనిల్, సురేశ్, తదితరులు ఉన్నారు.

5కేఎం పరుగుతో మారథన్ రన్నర్స్ నిరసన

ఖానాపూర్ రూరల్, ఏప్రిల్ 25: ఖానాపూర్లో మారథన్ రన్నర్స్ టీం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్, సూర్జాపూర్, బాదనకుర్తి గ్రామాల మీదుగా 5 కేఎంను పరుగెత్తి మరణించిన భారతీయులకు డెడ్కెట్ చేశారు. చనిపోయిన వారికి నివాళులర్పించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్కుమార్, నువ్వుల రాజేందర్, బాశెట్టి శివ, రాపెల్లి రాజు యాదవ్, నాగరాజు, వెంకటరమణ పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్: బాదనకుర్తిలో 5కేఎం పరుగుపందెంతో నిరసన తెలుపుతున్న మారథన్ రన్నర్స్ టీం సభ్యులు

భైంసాలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఈజీఎస్లో అధికారుల నిర్లక్ష్యంపై నిరసన

ఎదులాపురం, ఏప్రిల్ 25: ఉపాధి హామీలో అధికారుల నిర్లక్ష్యంతో కూలీలకు కూలి డబ్బులు సక్రమంగా అందడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకరాఘవులు అన్నారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్తో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులను ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లంక రాఘవులు మాట్లాడుతూ పని ప్రదేశంలో కనీసం మంచి నీరు కూడా ఉండడం లేదన్నారు. చేసిన పనికి కూలీ రూ.307 ఇవాల్సి ఉండగా రూ.70 నుంచి రూ.120 వరకు మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. అవి ఏడు వారాల నుంచి పెండింగ్లో ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పరిశీలించాలన్నారు. పెండింగ్ డబ్బులతో పాటు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వామి, ఆశన్న, గంగారం, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Branch:** Bhainsa had agreed to accord Loan to Akulolla Laxman S/o. Linganna, Age 26 Yrs, Occ: Business, R/o. H.No.3-1-58, Kisan Gally, Bhainsa, town of Nirmal District by Mortgage of the schedule referred property.of **Akulolla Ram & Akulolla Ravi.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(07) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY (AKULOLLA RAM)

An Open place measuring an extent of 122.22 Sq.Yards 1100 Sq.Feet in Plot No.1H bearing Sy.No.13A1 situated nearby H.No.3-3-1/3, Netaji Nagar, Bhainsa town and Mandal, Nirmal District, within the limits of Municipality Bhainsa, under the Jurisdiction of Registration Sub Dist. Bhainsa, Registration District Adilabad.

Boundary as: East: 30 Feet's wide Road **West:** Plot No.2 H **North:** 20 Feet's wide Road, **South:** Plot No.3H

SCHEDULE OF THE PROPERTY (AKULOLLA RAVI)

The House No.3-4-51 (Assessment No.1096002612) admeasuring 1226.25 Sq.Fts, equal to 136.25 Sq.yds equal to 113.91 Sq.Mts, Ground floor RCC Plinth Area 287.75 Sq.Fts, Ground floor Country Tiled Plinth Area 490.00 Sq.Fts, First floor Teen Shed plinth area 243.00 Sq.Fts, Situated at Pandri Galli, Bhainsa code No.1916018 under Limits Municipality Bhainsa, Revenue Mandal Bhainsa, District Nirmal, Registration District Adilabad, Registration Sub Dist: Bhainsa.

Boundary as : East: House of Akbar Khan **West:** Road, **North:** House of Feroj, **South:** House of Chikli Rajanna

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అవాస్తవం

తాంసి, ఏప్రిల్ 25: కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్ష పదవి నుంచి తనను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేశామని చెప్పుకోవడం అవాస్తవమని బీఆర్ఎస్ యువ నాయకుడు ఇరుగోళ్లు అశోక్ అన్నారు. శుక్రవారం జామడి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు, కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, పార్టీలో పని చేసిన దళితులను చిన్న చూపు చూస్తూ పట్టించుకోకపోవడంతో తను పార్టీకి రాజీనామా చేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ జన నాయకులు తనను సస్పెండ్ చేశామని చెప్పుకోవడం అవాస్తవమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కోసం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సారథ్యంలో పని చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

దాడి కేసులో నలుగురికి జైలు

భైంసా, ఏప్రిల్ 25: ఒకరిపై దాడికి పాల్పడిన కేసులో నలుగురికి ఏడాది పాటు జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ గోపీనాథ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. భైంసాలోని మదీనా కాలనీకి చెందిన అబ్దుల్ జబ్బార్పై ఓవైసీనగర్కు చెందిన షేక్ మైతాబ్, సల్మాన్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్తో పాటు మరొకరు 2019 జనవరిలో దాడికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని ఫస్ట్ క్లాస్ కోర్టులో నేరం రుజువు కావడంతో నిందితులు ముగ్గురికి ఏడాది పాటు జైలు శిక్ష, రూ. 1000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి దేవేంద్రబాబు తీర్పు ఇచ్చినట్లు సీఐ తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన

ఉట్నూర్, ఏప్రిల్ 25: గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలోని దేవిగూడ టీడబ్ల్యూఏస్ పాఠశాలకు పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో శిశు చెంచెస్ బెంగళూర్ కేంద్రంగా పనిచేస్తున్న రాకెట్ సాఫ్ట్వేర్ సంస్థ ద్వారా ఆరు వేల మంది విద్యార్థులకు సరిపోయే 30వేల శిశు చెంచెస్లను అందించారన్నారు. ఇటువంటి సంస్థలు మరిన్ని ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శాంతి, ఏసీఎంవో జగన్, మేనేజర్ దీపక్, ఐటీ ఇన్చార్జి రామారావు, హెచ్ఎం ప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం

కాలిపోయిన వాహనాలను పరిశీలిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి, ఏప్రిల్ 25 : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం గురైన పశువుల పాకను బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మూడు వాహనాలు కాలిపోయినట్లు స్థానికులు వివరించారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, బీఆర్ఎస్ నాయకులు అక్షయ్ కుమార్, మహేందర్, గంధ్రత్ అశోక్, వినోద్ రెడ్డి, మలపతి అశోక్, కిరణ్ కుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న జాన్సన్నాయక్

కడెం, ఏప్రిల్ 25: నిర్మల్ జిల్లా కడెంకు చెందిన బాబా ఖాన్ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కడెంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి

ఎదులాపురం, ఏప్రిల్ 25: కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. నెలలో నమోదైన కేసులు, దర్యాప్తు, తదితర అంశాలపై ఆదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్లో శుక్రవారం నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్టికల్స్, డయల్ 100, బ్లూ కోర్టు, డ్యూటీ ఆఫీసర్, బీట్ సిస్టం వాటిపై ప్రత్యేకంగా సమీక్షించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని తెలుసుకొని సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సురేందర్రావ్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్రెడ్డి, నాగేందర్, హసీబుల్లా, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపరింటెండెంట్లు సంజీవ్, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, డీసీఆర్ బీ, ఐటీకోర్, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

నార్నూర్, ఏప్రిల్ 25 : భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చిందని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూ భారతి చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూ సమస్య లోటుపాట్లతో పాటు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బలాన్పూర్లో చెరువుల పూడికతీతను ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆయాశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మండల అభివృద్ధి, సమస్యలపై అధికారులను ఆరా తీశారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, మండల ప్రత్యేకాధికారులు గంగాధార్, ప్రభాకర్, తహసీల్దార్లు జాడి రాజాలింగం, విజయానందం, ఎంపీడీవోలు జవహర్ లాల్, శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఆకాశ్, మండల పంచాయతీ అధికారులు సాయిప్రసాద్, రమేశ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

దిలావర్పూర్/లక్ష్మణచాంద/సారంగాపూర్, ఏప్రిల్ 25 : భూ భారతి చట్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం బన్సపల్లి గ్రామంలోని రైతు వేదికలో, లక్ష్మణచాంద రైతు వేదికలో, సారంగాపూర్లోని రైతు వేదికలో భూ భారతి చట్టం– రైతులకు చుట్టం అనే దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిశోర్ కుమార్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, తహసీల్దార్ ఏజాజ్ అహ్మద్ఖాన్, బన్సపల్లి రైతు సేవ సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి, ఏవో రాజశేఖర్రెడ్డి, ఏఈవోలు శ్రీవాణి, మానిక, లక్ష్మణచాంద తహసీల్దార్ జానకి, మండల వ్యవసాయాధికారి వసంత్ రావ్, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సారంగాపూర్ తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్రావు, ఎంపీవో అజీజ్ఖాన్, రైతులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు

నిర్మల్ చైన్గేట్, ఏప్రిల్ 25 : వయోవృద్ధు